నీకోసం వేచి వేచి చూసెను నయనమ్ కనుమూస్తే కనురెప్పలకై కమ్మని స్వప్నమ్

స్వప్నంలో కదలాడెను నీ సుందర రూపమ్ ఆరూపం ఆ సెలయేరై పోసెను జీవం

వచ్చేయనా ప్రాణమా.. కన్నీటిలో అలలపై

నీ కోసం వేచి వేచి చూసెను నయనమ్ కనుమూస్తే కనురెప్పలకై కమ్మని స్వప్నమ్

మండే హృది జ్వాల ఆరిపోవాలా నన్నువడి చేర్చుకో పాపలా..

మది భారంగా మారే భాష్పంగా నువ్వు లేకుండ నవ్వేదెలా..

వస్తున్నా వస్తున్నా నీకై నేనే నీపై చేస్తున్నా చేస్తున్నా నీకై నే గానమై

ప్రియతమా పదిలమా కిరణమై తాకుమా..

|| నీకోసం వేచి వేచి ||

ప్రేమ లోకంలా నేనో శోకంలా ఇంత గరళాన్ని దాచేదెలా..

చేసెనే దూరం ఎదకు ఆ గాయం ఇంక ఎన్నాళ్ళు ఈ వేదనా..

ఆ దైవం వేసిందో ఏమో నీతో బంధం గుండెల్లో గుప్పున ఎగసె వలపుల బంధం

మేఘమా అందుమా చినుకుపై రాలుమా..

|| నీకోసం వేచి వేచి ||

స్వప్నంలో కదలాడెను నీ సుందర రూపమ్ ఆరూపం ఆ సెలయేరై పోసెను జీవం

వచ్చేయనా ప్రాణమా.. కన్నీటిలో అలలపై



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org